తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
ఖమ్మం - నల్లగొండ
భద్రాద్రి కొత్తగూడెం
సూర్యపేట
యాద్రాద్రి భువనగిరి
మంగళవారం
09 ఏప్రిల్ 2024
పేజీలు : 08
Follow :

# ప్రజలకు నామ ఉగాది శుభాకాంక్షలు

## పాతకు స్వస్తి చెప్పి కొత్త వెలుగును ఆస్వాదిద్దాం

ఖమ్మం బ్యూరో,ఎప్రిల్8(జనంసాక్షి)
బీఆర్ఎస్ పార్టీ ఖమ్మం పార్లమెంటరీ అభ్యర్థి ఎంపీ నామ నాగేశ్వరరావు సోమవారం ఒక ప్రకటనలో తెలంగాణ రాష్ట్ర ప్రజలకు, ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలకు ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలియజేసి, పండుగను ఆనందోత్సహాలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ ఏడాదిని క్రోధి నామ సంవత్సరం అని కూడా అంటారని నామ పేర్కొన్నారు. సృష్టి ఆరంభానికి సంకేతంగా ఉగాదిని జరుపుకుంటారని చెప్పారు. నిండుగ వెలుగునిచ్చే పండుగ ఉగాది అన్నారు. ఉగాది పండుగ వేళ శిశిర రుతువుకు వీడ్కోలు పలికి, వసంత రుతువుకు స్వాగతం పలుకుదామని అన్నారు. రైతులు కొత్త పంటలను వేసి, కొత్త జీవితానికి నాందిగా ఉగాది వేడుకను జరుపుకుంటారని అన్నారు. ఉగాది అంటే అందరికీ గుర్తొచ్చేది ఉగాది పచ్చడి అని, ఆరు రుచుల కలయికతో ఉండే ఈ పచ్చడి తెలుగువారందరికీ ఎంతో ప్రత్యేకమన్నారు. తీపి,కారం, పులుపు,చేదు , ఉప్పు అనే షడ్రుచుల కలయిక జీవితంలో ఎదురయ్యే కష్ట సుఖాలు,మంచి,చెడుల గురించి, అనుభవాలు గురించి వివరిస్తుందన్నారు. ఈ సందర్భంగా రైతులు పశువులకు ప్రత్యేక పూజలు కూడా నిర్వహించడం ఆనవాయితీగా వస్తుందన్నారు. ఇంతటి ప్రాముఖ్యత కలిగిన ఈ పండుగను ప్రతి ఒక్కరూ కుటుంబ సభ్యులు, స్నేహితులతో కలసి సుఖ సంతోషాల నడుమ వైభవంగా జరుపుకోవాలని నామ ఆకాంక్షించారు. కొత్త ఆశలకు, కలలకు, కృషికి నాంది పలికే ఈ శుభదినం ఉగాది అన్నారు. ఈ సంవత్సరం అందరి జీవితంలో శ్రేయస్సు, సంతోషం నింపాలని కోరుకుందామని అన్నారు. క్రోధినామ సంవత్సరం మనలోని కోపాన్ని, ద్వేషాన్ని జయించి, ప్రేమ,సహనంతో ముందుకు సాగేలా చేస్తుందని అన్నారు. అందరికీ మంచి ఆరోగ్యం,మంచి పంటలు,శుభం కలగాలని అన్నారు. గడిచిన కాలం భారం వదలి, భవిష్యత్ ఆశతో ముందుకు సాగడానికి ఉగాది ఒక అవకాశం అన్నారు. ఈ కొత్త సంవత్సరం అందరికీ కొత్త దిశా నిర్ధేశం చూపించా లన్నారు. మన జీవితాలను మెరుగుపర్చుకోవడానికి ఒక అవకాశం కల్పిస్తుందన్నారు. మనకు ధైర్యం,



ఓర్పు పట్టుదల ప్రాముఖ్యతను గుర్తు చేస్తుందన్నారు. జీవితంలో మరిన్ని విజయాలు సాధించాలని అన్నారు. మనలోని నైపుణ్యాలను, సృజనాత్మకతను బయటకు తీసుకురావడానికి అవకాశం కల్పిస్తుందన్నారు. సమాజానికి సేవ చేయడానికి , శుభ ఫలితాలు రావడానికి మంచి అవకాశం కూడా కల్పిస్తుంద న్నారు.ఈ కొత్త సంవత్సరం మధురమైన క్షణాలను కల్పిస్తుందని నామ నాగేశ్వరరావు పేర్కొన్నారు.

## ఉజ్వల భవిష్యత్తుకు ఈ ఉగాది తోడ్పడాలి

## తెలుగు ప్రజలకు ఉగాధి శుభాకాంక్షలు

### డిప్యూటి సీఎం భట్టి విక్రమార్క

**మధిర ఆర్సి,ఎప్రిల్ 8 (జనంసాక్షి):**



రాష్ట్ర ప్రజలకు, ప్రపంచ వ్యాప్తంగా ఉన్న తెలుగు వారందరికి క్రోధినామ సంవత్సరాది సందర్భంగా రాష్ట్ర ఉపముఖ్యమంత్రి వర్యులు మల్లు భట్టి విక్రమార్క శుభాకాంక్షలు తెలిపారు. ఉగాది పండుగ ప్రజలందరికీ సకల శుభాలను పంచాలన్నారు. ప్రజల జీవితాల్లో సుఖ శాంతులు తేవాలని, కష్టాలు, నష్టాలు తొలగి ఆనందమయ జీవితాలకు ఈ పండుగ నాంధి కావాలని ఆకాంక్షించారు.ఈ క్రోధి నామ సంవత్సరంలో ఇంటింటా ఆయురారోగ్యాలు, సిరిసంపదలు, ఆనందాలు నిండాలి' అని అభిలాషించారు. ఈ క్రోధినామ సంవత్సరంలో సమృద్ధిగా వర్షాలు కురువాలని, పంటలు బాగా పండాలని, రైతులు బాగుండాలని, సకల వృత్తుల వారు ఆనందంగా ఉండాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేయడానికి నోటిఫికేషన్ విడుదల చేసినందున నిరుద్యోగులకు ఈ ఏడాది ఉద్యోగ నామ సంవత్సరం కావాలన్నారు.

## క్రోధి నామ సంవత్సర ఉగాది పండుగ శుభాకాంక్షలు

### గుత్తా సుఖేందర్ రెడ్డి

**నల్గొండటౌన్,ఏప్రిల్ 08(జనంసాక్షి)**



తెలంగాణ రాష్ట్ర ప్రజలకు తెలంగాణ శాసన మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి క్రోధి నామ సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. షడ్రుచుల సమ్మేళనమే ఈ ఉగాది పండుగని , జీవితంలో వచ్చే కష్టసుఖాలను అందరూ అనుభవించాలని గుర్తు చేసేదే ఉగాది పచ్చడినని ఆయన చెప్పారు. క్రోధి సంవత్సరాది కాలం ప్రజలందరికీ కలిసివచ్చి ,అందరూ కూడా సుఖ సంతోషాలతో జీవించాలని ఆయన తెలిపారు. యువత ఈ సంవత్సర కాలంలో తాము అనుకున్న లక్ష్యాన్ని సాధించాలని శాసన మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి ఆకాంక్షించారు.

## జిల్లా ప్రజలకు ఉగాది పండుగ శుభాకాంక్షలు

### జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావు



సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి): జిల్లాలో ప్రజలు ఉగాది పండుగను సుఖ సంతోషాల నడుమ కుటుంబ సమేతంగా జరుపుకోవాలని, ఉగాది పండుగ సందర్భంగా అందరికి మంచి జరగాలని జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావు ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

## శ్రీ క్రోధి నామ సంవత్సరంలో అన్ని రంగాల్లో శుభాలు కలగాలి

### ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు - మాజీ మంత్రి, ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి

**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):**



శ్రీ క్రోధి నామ సంవత్సరంలో అందరికీ అన్ని రంగాలలో శుభాలు జరగాలని మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి ఆకాంక్షించారు. షడ్రుచుల ఉగాదితో ప్రారంభ మయ్యే శ్రీ క్రోధి నామ సంవత్సరంలో ఇంటిం టా ఆయురారోగ్యాలు, సిరి సంపదలు, ఆనం దాలు వెల్లివిరియాలని ఆశించారు. తెలుగు నూతన సంవత్సరంలో సమృద్ధిగా వానలు కురిసి, పంటలు బాగా పండా లని, రైతులకు అంతా మంచి జరగాలని ఆకాంక్షించారు.అలాగే సకల వృత్తు లవారు ఆనందంగా ఉండాలని, పల్లెలు పట్టణాల్లో ప్రతి ఇల్లూ కళకళలాడా లని, మన సంస్కృతీ సంప్రదాయాలు కలకాలం వర్ధిల్లాలని ఆకాంక్షించారు.

# ఇఫ్తార్ విందు సకల ఉద్యోగుల ఐకమత్యానికి నాంది

## ఉద్యోగులందరిని ఐక్యం చేయడమే తమ లక్ష్యం

## టీజీవో రాష్ట్ర అధ్యక్షులు ఏలూరి శ్రీనివాసరావు

ఖమ్మం అర్బన్, ఎప్రిల్8(జనంసాక్షి)
తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు కస్తాల సత్యనారాయణ, జిల్లా ప్రధాన కార్యదర్శి మోదుగు వేలాద్రితో పాటు ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మొదటిసారిగా ముస్లిం ఉద్యోగ సోదరులకు ఆదివారం సాయంత్రం ఖమ్మం నగరంలోని టీజీవో భవనంలో ఇఫ్తార్ విందును ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం (టీజీవో) రాష్ట్ర అధ్యక్షులు ఏలూరి శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి ఏ. సత్యనారాయణ, రాష్ట్ర కార్యవర్గం సభ్యులు మాట్లాడుతూ... పవిత్రమైన రంజాన్ మాసంలో ముస్లిమ్ సోదర, సోదరీమణులు నెల రోజుల పాటు ఉపవాసదీక్షలు చేస్తున్న సందర్భంలో వారితో పాటు సకల ఉద్యోగులందరూ ఐకమత్యంగా ఏకతాటిపైకి వచ్చి సంఘటితంగా పనిచేసేందుకు గాను టీజీవో జిల్లా అధ్యక్ష కార్యదర్శులు, ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు కార్యక్రమాన్ని ఏర్పాటుచేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. జిల్లాలోని ఉద్యోగులందరిని ఐక్యం చేయడమే తమ లక్ష్యమని చెప్పారు. రాష్ట్రంలోని మిగిలిన అన్ని జిల్లాల ఉద్యోగ సంఘాలు ఖమ్మం జిల్లా కమిటీని ఆదర్శంగా తీసుకొని ముందుకు వెళ్లాలని అయన పిలుపునిచ్చారు. ఉద్యోగులందరం ఐక్యంగా ఉంటేనే మన హక్కులను సాధించుకోవడం సులభమౌతుందన్నారు.టీజీవో రాష్ట్ర కార్యవర్గం ఎన్నికైన తరువాత తొలిసారిగా ఖమ్మం జిల్లాకు విచ్చేసిన సందర్భంగా ఖమ్మం జిల్లా నాయకత్వం, వివిధ విభాగాల అధ్యక్ష కార్యదర్శులు, మహిళా విభాగ అధ్యక్ష కార్యదర్శులు, రాష్ట్ర కార్యవర్గం కోశాధికారి ఉపేందర్ రెడ్డి, మహిళా ప్రతినిధి దీపారెడ్డి, రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ జగన్ మోహన్ రావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు యాదగిరి గౌడ్, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ రామకృష్ణ గౌడ్ ను ఈ సందర్భంగా ఘనంగా సత్కరించారు.



# సీతారామ ప్రాజెక్ట్ ప్రధాన కాలువలు పూర్తి చేసి సాగర్ ఆయకట్టుకు నీరు అందించాలి

### రౌండ్ టేబుల్ సమావేశం లో బొంతు రాంబాబు



ఖమ్మం టౌన్, ఎప్రిల్8(జనంసాక్షి)
గోదావరి నదిపై దుమ్ముగూడెం ప్రాజెక్టు నిర్మాణం చేసి సాగునీరు అందించాలని రెండు దశాబ్దాలపై గా ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలు ఎదురుచూస్తున్నారు అని సీతారామ ప్రాజెక్టు ప్రధాన కాలువలు పూర్తి చేసి సీతారామ ప్రాజెక్టు ఆయకట్టు తోపాటు నాగార్జున సాగర్ ఆయకట్టు కు సాగునీరు అందించాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు డిమాండ్ చేశారు.
సోమవారం మంచికంటి హాలు లో సీతారామ ప్రాజెక్టు ప్రధాన కాలువలు సత్వరమే పూర్తి చేయాలి అని తెలంగాణ రైతు సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు.రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మాదినేని రమేష్ అధ్యక్షతన జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో బొంతు రాంబాబు మాట్లాడుతూ దుమ్ముగూడెం ప్రాజెక్టు సాధన కోసం అనేక ప్రజా ఉద్యమాలు 21 శతాబ్దం ప్రారంభ దశలో జరిగాయిఅని,ఖమ్మం పార్లమెంట్ మాజీ సభ్యులు తమ్మినేని వీరభద్రం దుమ్ముగూడెం సాధనకై మహాప్రస్థానం పాదయాత్ర వంద రోజులు నిర్వహించారు వామపక్ష పార్టీలు అనేక ఉద్యమాలు నిర్వహించాయి రైతు సంఘాలు దశాబ్దాలుగా దుమ్ముగూడెం ప్రాజెక్టు కోసం కృషి చేసి న నేపథ్యంలో 2005లో నాటి ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి దుమ్ముగూడెం ప్రాజెక్టు మంజూరు చేసి 2005 డిసెంబర్ 31 అశ్వ పురం మండలం కుమ్మరి గూడెం దగర శంకుస్థాపన చేయడం జరిగింది, 2014 వరకు కాంగ్రెస్ అధికారుల్లో ఉన్న అప్పటి ప్రభుత్వం దాన్ని పూర్తి చేయలేదు. ప్రస్తుత రాష్ట్ర వ్యవసాయ శాఖామంత్రి తుమ్మల నాగేశ్వరరావు 2006 రాష్ట్ర బడ్జెట్ లో దుమ్ముగూడెం ప్రాజెక్టు పనులు ప్రారంభం కోసం నిధులు కేటాయించాలని ఖమ్మం నుంచి హైదరాబాద్ మహా పాదయాత్ర లో ప్రత్యక్షం గా పాల్గొన్నారు అని గుర్తు చేశారు.2014లో అధికారంలోకి వచ్చిన తెలంగాణ రాష్ట్ర సమితి ముఖ్యమంత్రి కేసీఆర్ దుమ్ముగూడెం ప్రాజెక్టును అప్పటివరకు ఉన్న రాజీవ్ సాగర్ ఇందిరాసాగర్ రద్దు చేసి పేరు మార్పు చేసారు .2016 డిసెంబర్ 26 రాష్ట్ర ముఖ్యమంత్రి హోదాలో కేసిఆర్ తిరిగి శంకుస్థాపన చేస్తు ఇల్లందు నియోజకవర్గం రోలపాడ్ ను బ్యాలెన్స్ రిజర్వాయర్ గా మార్చి ఎక్కువ ప్రాంతాలకు సాగు నీరు అందించే ప్రయత్నం చేస్తామని హామీ ఇచ్చారు సీతారామసాగర్ గా నామకరణ చేసి నేటికీ పూర్తి చేయలేదు అని రాంబాబు అన్నారు,మరొకవైపు కృష్ణా పరిపాక ప్రాంతంలో వర్షాలు లేక నాగార్జునసాగర్ ప్రాజెక్టు పూర్తిస్థాయిలో నిండక ఖమ్మం జిల్లాలో సాగర్ ఆయకట్టు 2.5 లక్షల ఎకరాలు బీడుగా మారుతుంది, ఈ సంవత్సరం వేల ఎకరాలలో పంటలు ఎండిపోయాయి, కొని మండలాల్లో పశు వులు త్రాగడానికి నీరు దోరకని పరిస్థితి నేడు ఉంది అని అన్నారు,ఉమ్మడి ఖమ్మం జిల్లాకి అవసరమైన సీతారామ ప్రాజెక్టు పూర్తి చేయడంలో పాలకులు నిర్లక్ష్యం వహిస్తున్నారు అని జూలూరుపాడు మండలం పాపకల్లు గుట్టల వరకు ప్రధాన కాలువల నిర్మాణం చేసి రెండు సంవత్సరాల అవుతున్న పనులు ముందుకు సాగటం లేదు. 2019లో ఏన్కూరు కామేపల్లి భూసేక అవార్డు ప్రకటించి నేటికీ డబ్బులు చెల్లించలేదు కాలువల పనులు ప్రారంభం కావడం లేదు పాలేరు రిజర్వాయర్ కు అనుసంధానం చేయాల్సిన సీతారామ ప్రాజెక్ట్ నత్తనడకన ఉంది సత్వరమే పూర్తి చేయటం ద్వారా ఉమ్మడి ఖమ్మం జిల్లాలో లక్షల ఎకరాలకు సాగునీరు అందించే సీతారామ ప్రాజెక్టును నూతనంగా ఏర్పడిన ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని ఖమ్మం జిల్లా ఆయకట్టును రక్షించాలని రాంబాబు డిమాండ్ చేశారు ,కామేపల్లి, కారేపల్లి మండలాల సాగు భూములకు సాగునీరు అందించాలి అందుకు అవసరమైన నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు.భూ సేకరణలో భూములు కోల్పోతున్న రైతులకు 2013 భూ సేకరణ చట్టం ప్రకారం సరైన నష్టపరిహారం అందించాలని కోరారు.సీతారామ పూర్తి కాకపోవడంతో మంచినీటి సరఫరా ట్యాంకర్ల ద్వారా చేసే పరిస్థితి ఖమ్మం నగరంలో వచ్చింది అని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పోన్నం వెంకటేశ్వరరావు అన్నారు,కాంట్రాక్టర్లు, కమీషన్లు కోసం కాకుండా జిల్లా అభివృద్ధికి అవసరమైన సాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేయాలి అని డిమాండ్ చేశారు .రౌండ్ టేబుల్ సమావేశంలో తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు దొండపాటి రమేష్, ఐద్వా జిల్లా కార్యదర్శి మాచర్ల భారతి, రైతు కూలీ సంఘం జిల్లా నాయకులు మురళి, రైతు సంఘం జిల్లా నాయకులు తాతా భాస్కర్ రావు, దుగ్గి కృష్ణ, చింతనిప్పు చలపతిరావు వాసిరెడ్డి ప్రసాద్, నిర్వాసితుల సంఘం జిల్లా నాయకులు శ్రీధర్,ఎస్ ఎఫ్ ఐ జిల్లా కార్యదర్శి టి ప్రవీణ్, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె బషీర్ సియటియి జిల్లా నాయకులు గోపాల్ ప్రసంగించారు .

# ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి



ఖమ్మం రూరల్ ఏప్రిల్ 8, (జనం సాక్షి )
ఖమ్మం రూరల్ సీఐ రాజిరెడ్డి అనవసరమైన రాజకీయ ఘర్షణలకు వెళ్లకుండా ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని సీఐ రాజిరెడ్డి సూచించారు. సోమవారం ఖమ్మం రూరల్ మండలంలోని కొండాపురం, సీతారాంపురం, తల్లంపాడు, నరసింహాపురం గ్రామాల్లో సిఐఎస్ఎఫ్ బెటాలియన్ తో పోలీసులు ఫ్లాగ్ మార్చి నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ... ప్రజాస్వామ్య వ్యవస్థను కాపాడుకోవడంతో పాటు ప్రజలకు ప్రభుత్వాలు మంచి పాలన అందించేందుకు ఎన్నికల నిర్వహణ జరుగుతుందన్నారు. ఇంతటి మంచి సదుద్దేశం కలిగిన ఎన్నికలను అనవసరమైన రాజకీయ ఘర్షణలకు పోయి కటకటాల పాలు కాకూడదన్నారు. ఎన్నికల్లో ఘర్షణలకు పాల్పడే వారిపై ప్రత్యేక దృష్టిని కనబరిచి బైండ్ ఓవర్ కేసులు చేసినట్టు పేర్కొన్నారు. అంతేకాకుండా వారిపై ప్రత్యేక నిఘాను కనబరిచినట్లు పేర్కొన్నారు. ప్రజలందరూ ధైర్యంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు రామారావు, కుసుమ కుమార్,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## తోట కృష్ణారావుకు గురుకుల టీజీటీ ఉద్యోగం

ఖమ్మంటౌన్,ఎప్రిల్8(జనంసాక్షి)
అభినందించిన ఎస్ఎఫ్ఐ మాజీ జిల్లా అధ్యక్షులు బొంతు రాంబాబు గారు బి వి కే జనరల్ మేనేజర్ వై శ్రీనివాసరావు ఎస్ఎఫ్ఐ మాజీ జిల్లా నాయకుడు బి వి కే పూర్వ విద్యార్థి తోట కృష్ణారావుకు గురుకుల టిజిటి ఇంగ్లీష్ ఉపాధ్యాయునిగా ఎంపికైన సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ బి వి కే ఆధ్వర్యంలో అభినందన సభ ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి టి ప్రవీణ్ అధ్యక్షతన నిర్వహించారు ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ మాజీ జిల్లా అధ్యక్షులు బొంతు రాంబాబు బి వి కే జనరల్ మేనేజర్ వై శ్రీనివాసరావు ఐద్వా జిల్లా కార్యదర్శి మాచర్ల భారతిలు మాట్లాడుతూ ఎంతోమంది విద్యార్థులను ఉన్న స్థాయికి తీసుకొచ్చినటువంటి విద్యా కేంద్రం బి వి కే అని అలాగే అధ్యయనం పోరాటం అనే నినాదంతో విద్యా రంగంలో వచ్చే సమస్యలను పరిష్కరించడంతో పాటు తన వ్యక్తిగత జీవితాన్ని కూడా పెంపొందించుకునే దానికోసం కష్టపడి గురుకుల ఉద్యోగం సాధించిన కృష్ణారావును అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో డీవీకే బృందం రామారావు గారు అఫ్జల్ ,శ్రీమన్నారాయణ నాయకులు ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు సుధాకర్ జిల్లా ఉపాధ్యక్షు లు సాయి శేష ప్రజాసంఘాల నాయకులు బషీర్, తాతా భాస్కరరావు, మాదినేని రమేష్, వాసిరెడ్డి వరప్రసాద్, వరుణ్ వెంకటేష్ తిరుమల తదితరులు పాల్గొన్నారు.

## ప్రయాణికులకు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ

కల్లూరు ఏప్రిల్ 08(జనం సాక్షి).
కల్లూరు శాంతినగర్ కి చెందిన కంభంపాటి మల్లేశ్వర కుమార్తె చిన్నారి పరిణిక పుట్టినరోజు సందర్భంగా కల్లూరు బస్టాండ్ లోని ప్రయాణికులకు ఆర్టీసీ సిబ్బందికి సోమవారం మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశారు60 రోజుల పాటు కల్లూరు బస్టాండులో చేపట్టినమజ్జిగ పంపిణీ కార్యక్రమంలో భాగంగా సోమవారం తన కూతురు పుట్టిన రోజు ను ప్రయాణికుల మధ్య జరుపుకోవడం ఆనందంగా ఉందని కుటుంబ సభ్యులు తెలిపారు. తన కూతురు పర్ణిక పుట్టినరోజును బస్టాండ్ లో ప్రయాణికులు అందరూ మధ్య జరుపుకుంటూ ప్రయాణికులకు ఆర్టిసి సిబ్బందికి ఉచితంగా మజ్జిగను పంపిణీ చేయడం పట్ల కల్లూరు మండల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మల్లేశ్వరరావు కుటుంబ సభ్యులకు తోపాటు వారి స్నేహితులైన ఆలకుంట నరసింహారావు, అనిల్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# కనకగిరి గుట్టల్లో స్మగ్లర్లు

**ఆరుగురును అరెస్టు చేసిన ఫారెస్ట్ అధికారులు..**

**లోకల్ లీడర్స్ ప్రమేయం ఉందని అనుమానం..**

**స్మగ్లర్ల నుంచి నాటుతుపాకీ, కారు,మారణాయుధాలు స్వాధీనం..**

**తల్లాడ, ఏప్రిల్ 08 (జనంసాక్షి):**
తల్లాడ రేంజ్ పరిధిలో చంద్రుగొండ మండలం బెండలపాడు కనకగిరి గుట్టల్లో ఆదివారం ఆరుగురు వన్యప్రాణుల స్మగ్లర్లను ఫారెస్ట్ అధికారులు అరెస్టుచేశారు. డీఎఫ్ఓ సిద్ధార్థ విక్రమ్ సింగ్ తెలిపిన వివరాల ప్రకారం శనివారం9గంటల రాత్రి సమయంలో పక్కా సమాచారంతో డిఆర్ఓ కేవి రామారావు,ఎఫ్ బీ ఓ లు లావణ్య, ఎఫ్ నాగరాజు స్ట్రైక్ కోర్స్ సిబ్బందితో కలసి కనకగిరి గుట్టల్లో క్యాంపు నిర్వహించారు .పాల కొయ్య లోద్దిదారి నందు గాలింపు చర్యలు చేపట్టగా బెండలపాడు గ్రామం నుంచి గుర్తుతెలియని వ్యక్తులు అడవిలోకి వచ్చినట్టు గుర్తించి వారిని 11.40ని సమయంలో కాపుకాసి పట్టుకొని అదుపులో తీసుకోవడం జరిగిందన్నా రు . నలుగురు వ్యక్తులు హైదరాబాదు నుంచి వచ్చినట్టు మరొక ఇద్దరు కొత్తగూడెం చంద్రుగుండ మండలం, బెండలపాడు గ్రామానికి చెందిన వ్యక్తులుగా గుర్తించారు. నిందితులు పుష్పల సుగ్రీవు జిర్ సికింద్రాబాద్ మీదన్ కుమార్ బెండలపాడు గ్రామం, వెంకట్ శ్రీకాంత్ హైదరాబాద్, బొడ్డెన నారాయణ విజయనగరం, తిరుమన్ను విజయ నాగరాజ్ (వెస్ట్ గోదావరి), బుర్ర సురేష్ (బెండాలపాడు తుపాకి నిర్వాహకుడు) పట్టుకొని వారి వద్ద నుండి స్నైపర్ గన్,వేట కత్తి తో పాటు గొడ్డలి ఒక కారు స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. ఈ వేటగాళ్లు విషయంలో లోకల్ రాజకీయ నాయకులు వీరి వెనక ఉన్నారనే అనుమాన వ్యక్తం చేశారు. పోలీస్ వారి సహాయం తీసుకొని పూర్తి విచారణ చేపడతామని తెలిపారు. నిందితులపై కేసు నమోదు చేసి కోర్టుకు హాజరు పరుస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ ఉన్నతాధికారులు, ఆ శాఖ సబర్డినేట్స్ తదితరులు పాల్గొన్నారు.

## పాలిటెక్నిక్ ఆర్జేసీ ప్రవేశ పరీక్షలకు ఉచిత ఆన్ లైన్ శిక్షణ

సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):
అక్షర ఫౌండేషన్ సూర్యాపేట వారి ఆధ్వర్యంలో ఎంజీబీ పబ్లికేషన్స్ అకాడమీ వారి సారథ్యంలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పదోతరగతి పూర్తి చేసుకున్న విద్యార్ధులకు పాలిటెక్నిక్, ఆర్ జేసీ ప్రవేశ పరీక్షలకు ఉచిత ఆన్ లైన్ శిక్షణ ఇవ్వనున్నట్టు అక్షర ఫౌండేషన్ ఫౌండర్ అండ్ చైర్మన్ యాస రాంకుమార్ రెడ్డి తెలిపారు.సోమవారం అక్షర ఫౌండేషన్ కార్యాలయం లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ శిక్షణ తరగతులు ఏప్రిల్ 24 నుండి మే 20 వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. గూగుల్ ఫామ్ లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలిపారు. 7036259922 కు వాట్సప్ ద్వారా హాయ్ అని టైప్ చేసి పంపితే వాట్సప్ గ్రూప్ లో ఆటోమేటిక్ గా యాడ్ అవుతారని తెలిపారు.ప్రతి రోజు వాట్సప్ గ్రూపుల ద్వారా అరగంట ముందే క్లాసులు లింకులు పంపబడుతుందన్నారు.పూర్తి వివరాలకు పాల స్వర్ణలత సెల్ నెంబర్ 9000305079 లో సంప్రదించాలని కోరారు. గత సంవత్సరం అక్షర ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన పాలిటెక్నిక్ ఉచిత శిక్షణ తీసుకున్న విద్యార్థులు రాష్ట్రస్థాయి ర్యాంకులతో పాటు 90 శాతం అర్హత సాధించినట్లు తెలిపారు.

## క్రోధి మరింత జనరంజకంగా సాగాలి జిల్లా ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు

**–జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఇమ్మిడి సోమనర్సయ్య**



సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి): శ్రీ క్రోధి నామ సంవత్సరం మరింత జనరంజకంగా సాగాలని జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఇమ్మిడి సోమనర్సయ్య ఆకాంక్షించారు.సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధిని సమపాళ్లలో పెట్టిస్తున్న పరుగులకు క్రోధి తోడవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.నూతన తెలుగు సంవత్సరాది ఉగాది పర్వదినోత్సవాన్ని పురస్కరించుకుని సూర్యాపేట జిల్లా ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు.క్రోధి నామ సంవత్సరంకు స్వాగతం పలుకుతున్న శుభవేళ ఉగాది పర్వదినోత్సవాన్ని జరుపుకుంటున్న ప్రతి ఒక్కరికి నూతన తెలుగు సంవత్సరాది శుభాకాంక్షలు తెలిపారు.

## అమావాస్య ప్రత్యేక పూజలు



సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి): జిల్లా కేంద్రంలోని సాయినగర్ సాయిబాబా ఆలయంలో అమావాస్య సందర్భంగా సోమవారం భక్తులు తెల్లవారు జామునుండే ప్రత్యేక పూజలు నిర్వహించారు. గణపతి అభిషేకం, ఏకవార రుద్రాభిషేకం, బిల్వ పత్రార్చన, అన్నాభిషేకం, గోపూజలు నిర్వహించారు. త్రిమూర్తులు గల రావి, వేప, మేడి చెట్లకు 21 ప్రదక్షణలు చేసి దీపాలు వెలిగించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ సవరాల సత్యనారాయణ దంపతులు, శంకర్‌లాల్, అర్చకులు విశ్వేశ్వర శర్మ, గంగాధర శర్మ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి పొంగులేటి ని కలిసిన కారేపల్లి కాంగ్రెస్ నాయకులు

కారేపల్లి, ఏప్రిల్08(జనంసాక్షి) : కారేపల్లి కాంగ్రెస్ నాయకులు రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని సోమవారం కలిశారు. జిల్లా నాయకులు ఇమ్మడి తిరుపతిరావు ఆధ్వర్యంలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్‌లు కలిసిన నాయకులు మండల సమస్యలను వివరించారు. కారేపల్లి మండలంలో పర్యటించాలని కోరారు. ఈసందర్భంగా మంత్రి సానుకూలంగా స్పందించి ఎమ్మెల్యే రాందాస్‌నాయక్‌ఆధ్వర్యంలో పర్యటను త్వరలోనే ఏర్పాటు చేసుకుందామని తెలిపినట్లు ఇమ్మడి తిరుపతిరావు తెలిపారు. ఎమ్మెల్యే నాయకత్వంలో ప్రభుత్వం పథకాలు ప్రజల దరి చేరేవిధంగా ఐక్యంగా పని చేయాలని మంత్రి సూచించారన్నారు. మంత్రిని కలిసిన వారిలో సోసైటీ డైరక్టర్ దేగల ఉపేందర్, నాయకులు తొగరు శ్రీను తదితరులు ఉన్నారు.



# సుంకరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రతిభవంతులకు ఉగాది పురస్కారాలు బహుకరణ



నల్గొండటౌన్, ఏప్రిల్ 08(జనంసాక్షి) వివిధ రంగాల్లో విశిష్ట సేవలు అందించిన వ్యక్తులకు సుంకరి ట్రస్ట్ అకాడమి పక్షాన ఉగాది పురస్కారాలు అందజేస్తామన్నాము.ఉగాది పురస్కార గ్రహీతలు కూరెళ్ల విఠలాచార్య ప్రముఖ ప్రముఖ కవి,పద్మశ్రీ అవార్డు గ్రహీత, కొండవీటి రాధాకృష్ణ, స్వాతంత్ర సమరయోధులు, ఉత్తమ సామాజిక సేవకులు రాష్ట్రపతి అవార్డు గ్రహీత,దుచ్చెర్ల సత్యనారాయణ అఖిలభారత అధ్యక్షులు జలసాధన సమితి,కొల్లా భాస్కర రావు ఉత్తమ వయోవృద్ధుల సేవకులు.జె ఎస్.శెట్టి ఉత్తమ వయోవృద్ధుల అలుపెరుగని సేవకులు.చిన్న వెంకట్ రెడ్డి ప్రముఖ సంఘ సేవకులు,పుల్లెముల వెంకట్ నారాయణ గౌడ్ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ చాంబర్ ఆఫ్ మాజీ చైర్మన్,వేణు సంకోజ్ ప్రముఖ కవి తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమకారులు,ఏనుగుల లక్ష్మారెడ్డి ప్రముఖ సంఘ సేవకులు,కృష్ణ కౌండిన్య ప్రముఖ కవి సంఘ సేవకులు, కోమటిరెడ్డి బుచ్చి రెడ్డి ప్రముఖ కవి,సముద్రాల మల్లికార్జున వయోవృద్ధుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు.సుదర్శన్ రెడ్డి వయోవృత్తుల సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మరియు సీనియర్ సిటిజన్స్ ట్రిబ్యూనల్ ట్రిబ్యునల్ సభ్యులు, కె .మట్టపల్లి, వయోవృద్ధుల ట్రిబ్యునల్ సభ్యులు,కంది సూర్యనారాయణ ప్రముఖ బీసీ సంఘం నాయకులు, గోన రెడ్డి ప్రముఖ సంఘ సేవకులు,లెక్చరర్స్ సంఘం ఆల్ ఇండియా నాయకులు, రఘువర్ రావు ప్రముఖ సీనియర్ న్యాయవాది,అమరేందర్ రావు ప్రముఖ సీనియర్ న్యాయవాది,డాక్టర్ కొండల రావు ప్రముఖ సంఘ సేవకులు,డాక్టర్ పుల్లారావు ప్రముఖ సంఘ సేవకులు,కొండవీటి అంజనీ భాయ్ సరస్వతీ పుత్రిక,ప్రముఖ సంఘ సేవకురాలు, పిచ్చమ్మ ప్రముఖ వయోవృద్ధుల సేవకురాలు,మామిడి ప్రమీల వయోవృద్ధుల సంక్షేమ సహాయకురాలు,పేదల న్యాయ నిపుణులు.నల్లగొండ జిల్లా బార్ అసోసియేషన్ జాయింట్ సెక్రెటరీ, కె .పర్వతాలు ప్రముఖ సంఘ సేవకులు తెలంగాణ ఉద్యమకారులు. మాదగోని బిక్షపతి, అఖిలభారత ఎఫ్ సి ఐ ఉద్యోగ సంఘాల నాయకులు,సీనియర్ సిటిజెన్స్ ట్రిబ్యునల్ సభ్యులు, ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి అలుపెరుగని ప్రజా ఉద్యమ నాయకులు సిపిఐ (ఎం) నల్లగొండ జిల్లా కార్యదర్శి పబ్బు వీరస్వామి క్రమశిక్షణకు పేరుగాంచిన ప్రముఖ సి పి ఐ నాయకులు, సుధాకర్ ఈనాడు దినపత్రిక ప్రముఖ జర్నలిస్ట్ మరియు వయోవృద్ధుల సేవకులు, పున్న అంజయ్య ప్రముఖ కవి,సంఘ సేవకులు, బోర్ర సుధాకర్ మాజీ మున్సిపల్ చైర్మన్,ప్రముఖ సంఘ సేవకులు, అంబటి వెంకన్న ప్రముఖ కవి,సంఘ సేవకులు, మునస వెంకన్న ఉత్తమ కవి ప్రముఖ సంఘ సేవకులు,ఎల్వీ కుమార్ ప్రముఖ సంఘ సేవకులు,కొండూరు సత్యనారాయణ ఎంబీసీ రాష్ట్ర నాయకులు తదితరులు ఫాల్గున్నారు.

### ఇఫ్తార్ విందు కార్యక్రమంలో పాల్గొన్న

# ఎమ్మెల్యే మట్టారాగమై దయానంద్

**కల్లూరు ఏప్రిల్ 08(జనంసాక్షి)**

కల్లూరు పట్టణ పరిధిలోని జమేమియా మసీద్ కమిటీ ఆధ్వర్యంలో పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని ఆదివారం రాత్రి ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందు కార్యక్రమంలో సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమై, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మట్ట దయానంద్ పాల్గొన్న రు. పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా ముస్లిం సోదరులు గత 27 రోజులుగా నియమ నిష్టలతో ప్రత్యేక నమాజు ప్రార్థనలతో ఉపవాస దీక్షలు పాటిస్తున్నారు. పట్టణంలోని ముస్లిం ప్రజల సహకారంతో మసీద్ కమిటీ ఆధ్వర్యంలో ఉపవాస దీక్షలు పాటించిన ముస్లిం సోదరులతో పాటు ముస్లిం కుటుంబ సభ్యులకు ఇఫ్తార్ విందును ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ మట్టారాగమై, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్, స్థానిక కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి జేమేమియా మసీదును సందర్శించి ఉపవాస దీక్షలు పాటించిన ముస్లిం సోదరులతో కలిసి ప్రత్యేక నమాజ్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ముస్లిం సోదరులకు రంజాన్ పర్వదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మసీద్ కమిటీ ఆధ్వర్యంలో పలువురు ముస్లిం సోదరులు ఎమ్మెల్యే మట్టరాగమై దంపతులను శాలువాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం ఎమ్మెల్యే దంపతులు ముస్లిం సోదరులకు స్వయంగా భోజనాలు వడ్డించి ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జమేనియా మసీద్ కమిటీ నిర్వాకులు, పలువురు ముస్లిం పెద్దలు, ఎండి హనీఫ్, జిల్లా మైనార్టీ సెల్ జాయింట్ సెక్రెటరీ షేక్ బాజీ, యస్ కే ఉస్మాన్ ,షేక్ ఖాదర్ ,కాంగ్రెస్ నాయకులు అంకిరెడ్డి సత్యనారాయణరెడ్డి,భాగం ప్రభాకర్, కల్లూరు మేజర్ గ్రామ పంచాయతి మాజీ వార్డు సభ్యులు కాంగ్రెస్ పార్టీ నాయకులు బొల్లం రామారావుగౌడ్,ఏనుగు సత్యంబాబు , పసుమర్తి చంద్రరావు, ఆళ్లకుంట నరసింహారావు, ధారా రంగ,కత్తి కృష్ణారెడ్డి, లక్కినేని రమేష్, మట్టా రామక్రిష్ణ, సంఘం రామకృష తదితరులు పాల్గొన్నారు.

# సమాజ సంస్కరణ టీచర్లతోనే సాధ్యం..



**ఖమ్మం బ్యూరో, ఏప్రిల్ 08(జనంసాక్షి)**

గాలి, నీరు, సూర్య రష్మి, ప్రకృతి లోని అణువణువు మానవులందరూ సమానం గా పంచుకుంటున్నారు. అలాగే కులమతాలకు అతీతంగా సుఖదుఃఖాలను కూడా సమానంగా పంచుకున్నప్పుడే సమాజం లో శాంతి సామరస్యాలు వెల్లివిరుస్తాయి అని జమాతే ఇస్లామి హింద్ రుద్రం పూర్ శాఖ అధ్యక్షురాలు శ్రీమతి ఫాతిమా అన్నారు. చుంచు పల్లి మండలం , రుద్రం పూర్ గ్రామంలో, జమాతే ఇస్లామి హింద్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన టీచర్ల ఇఫ్తార్ విందు లో ఆమె మాట్లాడుతూ, మానవులందరి సృష్టి కర్త అయిన దేవుడు ఒక్కడే అని, మానవులంతా పరస్పరం సోదరులం అని, ఇక్కడ ఒకరు ఎక్కువ ఒకరు తక్కువ అనే హెచ్చుతగ్గులు లేవని, ఎవరైతే నైతికంగా ఉన్నతులో వారే గొప్ప వారని అన్నారు.సమాజ సంస్కరణలో కుల మతాలకు అతీతంగా భావి భారత పౌరులను తీర్చిదిద్దే టీచర్ల పాత్ర వెలకట్టలేనిదని, పవిత్ర ఖురాన్ అవతరించిన నెల రంజాన్ మాసం అని ,ప్రతి సంవత్సరం. రంజాన్ ఉపవాసాలు మనిషిని మంచివారిగా మానవతా విలువలు కలిగిన మహోన్నతులు మారే శిక్షణ ఇస్తాయి అన్నారు .ఈ కార్యక్రమంలో టీచర్లు శిరీషా, కృష్ణ కుమారి, ప్రీతి ఫ్లారేన్స్, విజయ లక్ష్మి, లక్ష్మీ ప్రసన్న, అనితా, సరస్వతి, సల్మా, పర్వీన్ సుల్తానా, నుసురత్, లతీఫా, జేఫీషా, జమాత్ సభ్యులు షాహీన్, పర్వీన్ బాను, షమీంపర్వీన్, తదితరులు పాల్గొన్నారు.

# బూర నర్సయ్య గౌడ్ గెలుపు కోసం ప్రచారం

రామన్నపేట, ఏప్రిల్ 8 (జనంసాక్షి) భారతీయ జనతా పార్టీ భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ ఎన్నికల ప్రచారంలో భాగంగా బిజెపి మండల అధ్యక్షులు పల్లపు దుర్గయ్య ఆధ్వర్యంలో సోమవారం ఇంద్రపాలనగరం, బోగారం, సిరిపురం, రామన్నపేట మండల కేంద్రంలో వివిధ కుల సంఘ నాయకులను యువజన సంఘం నాయకులను మహిళా సంఘం నాయకులను ,ఓటర్లను కలిసి నరేంద్ర మోడీని మూడోసారి ప్రధానమంత్రి చేయాలని కమలం పువ్వు గుర్తుకు ఓటేసి భువనగిరి పార్లమెంటు అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్ సీనియర్ నాయకులు దాసరి మల్లేశం రాష్ట్ర కార్యదర్శి మాదగాని శ్రీనివాస్ గౌడ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పోతశెట్టి రవీందర్ జాతీయ చేనేత సెల్ డైరెక్టర్ కర్నాటి ధనుంజయ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ ఏల చంద్రశేఖర్ నకిరేకల్ అసెంబ్లీ కో కన్వీనర్ మాదూరి ప్రభాకర్ జిల్లా కార్యదర్శి తాటిపాముల శివకృష్ణ పిఎసిఎస్ డైరెక్టర్ కన్నె కంటి వెంకటేశ్వర చారి జిల్లా కార్యవర్గ సభ్యులు వనం అంజయ్య, దావనూరు వెంకటేశం, దోగిపర్తి సుభాష్ మండల ప్రధాన కార్యదర్శులు జంగిలి సత్యనారాయణ, మిర్యాల రాజకుమార్ యువమోర్చా మండల అధ్యక్షులు జంగిలి కోటిలింగం ,ఓబీసీ మండల అధ్యక్షులు రాపోలు నరేష్ మరియు జిల్లా మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఎస్ఎల్బీసీ,డిండి లిఫ్ట్ ఇరిగేషన్ పనులు పూర్తి చేయాలి

**•ఉమ్మడి నల్లగొండ జిల్లా పెండింగ్ ప్రాజెక్టుల పూర్తి చేయాలి • సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నర్సింహా రెడ్డి**




దేవరకొండ ఏప్రిల్ 8 జనంసాక్షి : దేవరకొండ,మునుగోడు నియోజకవర్గ ప్రజల చిరకాల స్వప్నం ఎస్ఎల్బీసీ,డిండి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు పనులు రాష్ట్ర ప్రభుత్వం పూర్తి చేయాలని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నర్సింహా రెడ్డి అన్నారు.సోమవారం దేవరకొండ మండల రైతు సంఘం 4వ, మహాసభ మండలంలోని తూర్పుపల్లి గ్రామంలో గంగిడి రాంరెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి హాజరైన నర్సింహా రెడ్డి మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేయకుండా కేవలం కమిషన్ ల కోసం కాళేశ్వరం ప్రాజెక్టు మీద శ్రద్దతో కాలయాపన చేసి నల్లగొండ జిల్లా ప్రాజెక్టు లను గాలికొదిలేసిందని అన్నారు.నక్కలగండి ప్రాజెక్టు వద్ద కుర్చీ వేసుకొని కూర్చొని పూర్తి చేస్తానన్న మాజీ సీఎం కేసీఆర్ 10 ఏళ్ల పాలనలో ఎన్నడూ పట్టించుకున్న పాపాన పోలేదని అన్నారు. కాంగ్రెస్ హయాంలో స్వర్గీయ వైఎస్. రాజశేఖర్ రెడ్డి హయాంలో సొరంగమార్గం టన్నెల్ పనులు పూర్తి దశలో ఉండగా బిఆర్ఎస్ 10 ఏళ్ల పాలనలో 10 కిలోమీటర్లు పూర్తి చేయడానికి శ్రద్ధ చూపలేదని అన్నారు.ఎస్ఎల్బిసీ, నక్కల గండి ప్రాజెక్టు లను ప్రారంభించిన కాంగ్రెస్ ప్రభుత్వం మళ్ళీ అధికారంలోకి రావడం శుభ పరిణామమని ప్రజా, రైతు ఆకాంక్షల మేరకు ప్రారంభించిన ప్రాజెక్టును కాంగ్రెస్ ప్రభుత్వం వీలైనంత త్వరగా పూర్తి చేయాలనీ ఆయన కోరారు. డిండి లిఫ్ట్ లిఫ్ట్ ఇరిగేషన్ పనులు వీలైనంత త్వరగా పూర్తిచేయాలని డిండి ప్రాజెక్టు ద్వారా నియోజకవర్గ ప్రజలకు సాగు,తాగు నీటినందించాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం, మోడీ విధానాలు కేవలం కార్పొరేట్, పెట్టుబడి దారులకు మేలు చేసేవని మోడీ విధానాలతో ప్రజలకు ఒరిగేదేమి లేదని అన్నారు.పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ కి గుణపాఠం చెప్పాలని ప్రజలకు సూచించారు. మాజీ ఎమ్మెల్యే, రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఉజ్జిని యాదగిరి రావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వీలైనంత త్వరగా రైతుల్లో మొదలైన అపోహలను తేటతెల్లం చేసేందుకు రైతు బంధు నిధులు రైతుల ఖాతాల్లో జమ చేయాలని,రైతు భరోసాకు సంభందించిన విదివిధానాలను కాంగ్రెస్ ప్రభుత్వం స్పష్టం చేయాలని అన్నారు.రైతులకు సంభందించిన రుణమాఫీ చేయాలని కోరారు. ఈ మహాసభలో ప్రజా నాట్య మండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లె నర్సింహా, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ఎండి.మైనోద్దీన్, జిల్లా ఉపాధ్యక్షులు దేపా సుదర్శన్ రెడ్డి, సీపీఐ మండల కార్యదర్శి పార్లపల్లి కేశవరెడ్డి,సహాయ కార్యదర్శి నూనె రామస్వామి,మాజీ సర్పంచ్ జగన్మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.



## హుజూర్ నగర్ మున్సిపల్ వైస్ చైర్మన్ కు ఆత్మీయ సన్మానం

హుజూర్ నగర్, ఏప్రిల్ 8 (జనంసాక్షి): లారీ ఓనర్ అసోసియేషన్ అధ్యక్షుడు, హుజూర్ నగర్ మునిసిపల్ వైస్ చైర్మన్ గా కోతి సంపత్ రెడ్డి ఎన్నికై స్వీకరించడం పట్ల పలువురు ముఖ్య అతిథులుగా హాజరై ఆత్మీయ సన్మానం చేశారు. సోమవారం హుజూర్ నగర్ పట్టణంలో ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు, సంఘ సభ్యులు హాజరై ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అతి చిన్న వయసులో కోతి సంపత్ రెడ్డి చేసిన సేవలు, పదవులు పొందడంపై ఆయనకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపి, ముందు ముందు మరిన్ని పదవులు పొందాలని ఆశించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఏ ఎస్ పి సురేందర్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర లారీ యజమానుల సంఘం ఉపాధ్యక్షులు రామినేని శ్రీనివాస్, పార్థసారథి ట్రాన్స్పోర్ట్ నిర్వాహకులు లక్ష్మారెడ్డి, గౌరవ అధ్యక్షులు సంజీవరెడ్డి, గౌరవ సలహాదారులు గోల శంకర్రావు, సెక్రెటరీ ఇంద్ర రెడ్డి, ఉపాధ్యక్షులు శ్రీనివాసరావు, సత్యనారాయణ, కోశాధికారి శ్రీనివాస రాజు, పాలకవర్గ సభ్యులు, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## వరి ధాన్యానికి బోనస్ చెల్లించాలి

**టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు తాటికొండ సీతయ్య..**

తుంగతుర్తి ఏప్రిల్ 8 (జనం సాక్షి) రైతులు పండించిన వరి ధాన్యానికి ప్రభుత్వం క్వింటాకు రూ.500 చొప్పున బోనస్ చెల్లించాలని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో విలేకరులతో వారు మాట్లాడుతూ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలో రైతులకు వరి ధాన్యానికి క్వింటాకు రూ.500 చొప్పున బోనస్ చెల్లిస్తామని ప్రకటించి ఇప్పటివరకు చర్యలు చేపట్టలేదని, వెంటనే ప్రభుత్వం రైతులకు ధాన్యానికి ప్రభుత్వ మద్దతుతో పాటు బోనస్ రూ.500 చెల్లించే దిశగా చర్యలు చేపట్టాలని కోరారు. ఇప్పటికే వ్యవసాయ మార్కెట్ లో వేలాది క్వింటాలుగా ధాన్యం కమిషన్ దారులు, ఖరీదారులు కొనుగోలు చేయడం జరిగిందని, వాటన్నిటికీ మద్దతు ధర ఇప్పిస్తూ రూ.500 బోనస్ చెల్లించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే ఐకేపీ కేంద్రాల్లో ప్రభుత్వం కొనుగోలు చేస్తున్న ధాన్యానికి సైతం క్వింటాకు రూ.500 బోనస్ చెల్లించాలన్నారు. ఎన్నికల నిబంధనలు అని సాకు చెప్పుతూ కాలయాపన చేస్తుందే తప్ప ఆ దిశగా చర్యలు చేపట్టడం లేదన్నారు. ఈ సీజన్లో పంటలకు బోనస్ చెల్లించిన యెడల రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో రైతాంగం ప్రభుత్వానికి తగిన శాస్తి చేస్తారని హెచ్చరించారు. రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ చేసే విధంగా వెంటనే చర్యలు చేపట్టాలని లేనియెడల కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా బీఆర్ఎస్ పార్టీకి రైతాంగం పార్లమెంట్ ఎన్నికల్లో ఓట్లు వేయాలని కోరారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు గుండగాని రాములు గౌడ్, బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు గోపగాని శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## అంగన్వాడీల రిటైర్మెంట్ బెనిఫిట్స్ 2లక్షలు ఇవ్వాలి

**సర్కులర్ 1334 రద్దు చేయాలి: పల్లా దేవేందర్ రెడ్డి**



దేవరకొండ ఏప్రిల్ 8 జనంసాక్షి : అంగన్వాడీ టీచర్లు హెల్పర్లకు నష్టం కలిగించే సర్కులర్ 1334 వెంటనే ఉపసంహరించుకోవాలని, గత సంవత్సరం లో చేసిన సమ్మె ఒప్పందాలను అమలు చేసి రిటైర్మెంట్ బెనిఫిట్స్ రెండు లక్షలు ఇవ్వాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి, అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ జిల్లా గౌరవ అధ్యక్షులు పల్లా దేవేందర్ రెడ్డి ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.గతంలో 24 రోజుల పాటు సమ్మె చేసి పోరాటాల ద్వారా సాధించుకున్న టీచర్ కు రెండు లక్షలు,ఆయాకు ఒక లక్ష రిటైర్మెంట్ బెనిఫిట్స్ ను యధావిధిగా అమలు చేస్తామని ప్రభుత్వాలు హామీ ఇచ్చి ఇప్పుడు కొత్తగా వచ్చిన ప్రభుత్వం 1334 ఐసిడిఎస్ సర్కులర్ ద్వారా లక్ష రూపాయలు మాత్రమే బెనిఫిట్స్ ఇస్తామని చెప్పి 65 సంవత్సరాలు నిండిన టీచర్లు ఆయాలను ఇంటికి పంపేందుకు సిద్ధమైందని, సంవత్సరాల తరబడి ప్రజలకు సేవ అందించినటువంటి వారిని ఇంటికి పంపడం అంటే ఇది మంచి పద్ధతి కాదని అన్నారు. ప్రభుత్వం తక్షణమే సర్కులర్ 1334 ఉపసంహరించుకొని, టీచర్ కు రెండు లక్షలు, హెల్పర్ కు లక్ష రూపాయల రిటర్మెంట్ బెనిఫిట్స్ తో పాటు కనీస వేతనం 26 వేల రూపాయలు, పని భారం తగ్గించడం, ప్రమాద, ఆరోగ్య బీమా సౌకర్యాలతో పాటు పెన్షన్, ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. కొత్త ప్రభుత్వం అంగన్వాడీల కోరికలను పరిశీలించి కొత్త ఉత్తర్వులు ఇవ్వాల్సినది పోయి గతంలో అంగన్వాడీ టీచర్లు ,హెల్పర్లు వ్యతిరేకించిన పాత జీవో ఉత్తర్వులనే మళ్లీ ముందుకు తెచ్చి అమలు చేయాలని చూడడం సోషనీయమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అంగన్వాడీ ఉద్యోగుల మనోభావాలను ఏమాత్రం పరిగణలోకి తీసుకోకుండా ఆర్థికంగా నష్టం కలిగించే విధమైన చర్యలు చేపడుతూ ఏకపక్షంగా, ముందుకు పోతుందని ఆరోపించారు. ఆంధ్రప్రదేశ్ లో 44 రోజుల సమ్మె వేతనం సమస్యలను పరిష్కరిస్తూ కొత్త జీవోలను తెచ్చిందని కానీ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా అంగన్వాడీ ఉద్యోగులకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని ,మరియు ప్రభుత్వం పునరాలోచన చేసి అంగన్వాడీ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని, సర్కులర్ 1334 రద్దు చేయాలని దేవేందర్ రెడ్డి డిమాండ్ చేశారు.



## వైరా నియోజకవర్గంలో మంత్రి పొంగులేటి పర్యటన

వైరా ,ఎప్రిల్8(జనంసాక్షి) తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి వైరా నియోజకవర్గంలో సోమవారం పర్యటించారు. పర్యటనలో భాగంగా వైరా మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామంలో పణితి సైదులు తల్లి చనిపోయినందున వారి కుటుంబాన్ని, ఫిషరిష్ చైర్మన్ రహీంకు ఆపరేషన్ అయినందున అతన్ని పరామర్శించి ఓదార్చారు. ఏన్కూర్ మండలంలోని కేసుపల్లి గ్రామంలో శెట్టిపల్లి వెంకటేశ్వర్లు సోదరుని కుమారుడు చనిపోయినందున వారి కుటుంబాన్ని, కాలనీ నాచారంలో మాజీ ఎంపీపీ ముక్తి వెంకటేశ్వర్లు తండ్రి చనిపోయినందున వారి కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. జూలూరుపాడు గ్రామంలో జరిగిన ముఖ్యనాయకుల సమావేశంలో పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమాల్లో ఎమ్మెల్యేలు మాలోతు రాందాస్ నాయక్, తెల్లం వెంకట్రావ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, రాయల నాగేశ్వరరావు, బొర్రా రాజశేఖర్, సూతకాని జైపాల్, గోసు మధు, లేళ్ల వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఆపదలో రక్షణ పీఎం సురక్ష బీమా యోజన

**లబ్ధిదారులకు రెండు లక్షల చెక్కు పంపిణీ చేసిన జిల్లా యస్ బీ ఐ రీజినల్ మేనేజర్ జ్యోతిలక్ష్మి**



నేరేడుచర్ల (జనంసాక్షి) : ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన పథకం ద్వారా ప్రతి ఏడాదికి కేవలం 20 రూపాయలు చెల్లించి రెండు లక్షల ప్రమాద బీమా పొందవచ్చునని పాలసీదారుడు అనుకోకుండా ఏదైనా ప్రమాదంలో మరణిస్తే ఆ కుటుంబానికి రక్షణగా పీఎం సురక్ష బీమా యోజన పథకం అండగా ఉంటుందని ఎస్బిఐ రీజినల్ మేనేజర్ కోయ జ్యోతిలక్ష్మి అన్నారు.నేరేడుచర్ల ఎస్బిఐ శాఖను ఆమె సోమవారం పరిశీలించారు. అనంతరం పీఎం సురక్ష బీమా యోజన పాలసీ దారుడు దిర్శించర్ల గ్రామానికి చెందిన దాసరి సైదులు ఇటీవల ప్రమాదానికి గురై మృతి చెందగా నామని లబ్ధిదారు దాసరి రామనరసమ్మ కు రెండు లక్షల విలువైన చెక్కును అందించారు. ప్రతి ఏడాదికి కేవలం వెయ్యి రూపాయల వార్షిక ప్రీమియంతో,20 లక్షల ప్రమాద బీమా సౌకర్యం కల్పిస్తుందని ఖాతాదారులందరూ సద్వినియోగం చేసుకోవాలని రీజనల్ మేనేజర్ జ్యోతిలక్ష్మి తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ మేనేజర్ ఎం.పని కుమార్, సీఎం క్రెడిట్ నరసింహులు, బ్యాంక్ స్టాఫ్,అంజిరెడ్డి ,శివప్రసాద్ ,మాధవి వెంకటరత్నం, సంపత్ కుమార్ రాచకొండ రామన్న , నాగండ్ల నరసింహారావు, నటరాజ్, పాల్వాయి గోపాలకృష్ణ, చారి పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



## కొండమల్లేపల్లి మండల ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు

### ఎంపిపి దూదిపాల రేఖ శ్రీధర్ రెడ్డి

కొండమల్లేపల్లి ఏప్రిల్ 8 జనంసాక్షి :
కొండమల్లేపల్లి మండల ప్రజలకు, రైతు సోదరులకు శ్రీ క్రోధినామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు తెలిపిన ఎంపిపి దూదిపాల రేఖ శ్రీధర్ రెడ్డి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉగాది అంటే విశ్వంలోని జీవకోటి రాశుల ఆయుష్షుకు తొలి రోజు అర్థం అన్నారు ఉగాది పండుగ వేళ శిశిర ఋతువుకు వీడ్కోలు పలికి వసంత ఋతువుకు స్వాగతం పలుకుతాం అని ఈ సమయంలోనే చెట్లు చిగురించడం ప్రారంభం అవుతాయని, కోయిల రాగాలు వినిపిస్తాయని  అన్నారు తెలుగు వారి నూతన సంవత్సరం కూడా ఉగాది నుంచే ప్రారంభం అవుతుందని అందుకే ఉగాది తెలుగు వారి తొలి పండుగ అంటారన్నారు ఈ పవిత్రమైన రోజున ప్రజలు ఉగాది పండుగను ఘనంగా జరుపుకుంటారని ఉదయాన్నే తలస్నానం చేసి, ఇంటిని మామిడాకులతో అలంకరించి, కొత్త బట్టలు ధరించి, ఉగాది పచ్చడితో దినచర్య ప్రారంభిస్తారన్నారు ఉగాది తెలుగువారి తొలి పండుగ అని షడ్రుచుల సంగమమే జీవితమని తెలిపే పండుగ అని అన్నారు ఒకటి మధురం, రెండు పులుపు, మూడు లవణము, నాలుగు కారం, ఐదు చేదు, ఆరు వగరు ఈ షడ్రుచులు కలిసిందే మన జీవితమని తెలిపారు జీవితం కూడా వసంత రుతువు లాంటిదేనని చైతన్యంతో ఉండాలని సందేశమిచ్చే పండుగ ఉగాది అని అన్నారు ఈ నూతన సంవత్సరం అందరి జీవితాల్లో ఆనందాలు చిగురించాలని, ఉన్నత శిఖరాలు చేరుకోవాలని, సకాలంలో వర్షాలు పడి పంటలు బాగా పండాలని, ప్రజలందరూ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని  మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు ఎంపిపి దూదిపాల రేఖ శ్రీధర్ రెడ్డి తెలిపారు.

## శాంతి భద్రతల పరిరక్షణ కోసమే పోలీస్ కవాతు..

తుంగతుర్తి ఏప్రిల్ 8 (జనం సాక్షి)
త్వరలో జరిగే లోకసభ ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని మండలంలో శాంతి భద్రతల పరిరక్షణకై ముందస్తుగా పోలీస్ కవాతు నిర్వహించినట్లు తుంగతుర్తి సీఐ శ్రీనివాస్. ఎస్ఐ ఏడుకొండలు తెలిపారు. మంగళవారం మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని వెంపటి. కొత్తగూడెం గ్రామాలలో 50 మంది సిఏ పిఎఫ్ సిబ్బందితో సైనిక కవాతు నిర్వహించామని తెలిపారు. మండలంలో శాంతిభద్రతల పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు పోలీసులకు సహకారం అందించాలని అన్నారు.  సమస్యాత్మక గ్రామాలపై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు తెలిపారు. ఎన్నికలు స్వేచ్ఛాయుత వాతావరణంలో ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు.



# అంగన్వాడిలకు  నష్టం కలిగించే సర్క్యులర్ 1334 ను తక్షణమే ఉపసంహరించుకోవాలి

## సమ్మె ఒప్పందాలను అమలు చేయాలి : సిఐటియు



నల్గొండటౌన్, ఏప్రిల్ 08(జనంసాక్షి)
అంగన్వాడీ టీచర్లు హెల్పర్లకు నష్టం కలిగించే సర్క్యులర్ 1334 వెంటనే ఉపసంహరించుకోవాలని, గత సంవత్సరం లో చేసిన సమ్మె  ఒప్పందాలను అమలు చేయాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య, తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) నలగొండ ప్రాజెక్టు అధ్యక్ష, కార్యదర్శులు పి సరిత, కే.సముద్రమ్మలు డిమాండ్ చేశారు.సోమవారం నల్లగొండ జిల్లా కలెక్టర్, బి డబ్ల్యు ఓ అధికారులకు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో అంగన్వాడి యూనియన్ ఆధ్వర్యంలో 24 రోజుల పాటు సమ్మె చేసి పోరాటాల ద్వారా సాధించుకున్న టీచర్ కు రెండు లక్షలు ఆయాకు ఒక లక్ష రిటైర్మెంట్ బెనిఫిట్స్ ను యధావిధిగా అమలు చేస్తామని ప్రభుత్వాలు హామీ ఇచ్చి ఇప్పుడు కొత్తగా వచ్చిన ప్రభుత్వం 1334 ఐసిడిఎస్ సర్క్యులర్ ద్వారా లక్ష రూపాయలు మాత్రమే బెనిఫిట్స్ ఇస్తామని చెప్పి 65 సంవత్సరాలు నిండిన టీచర్లు ఆయాలను ఇంటికి పంపేందుకు సిద్ధమైందని సంవత్సరాల తరబడి ప్రజలకు సేవన అందించినటువంటి వారిని అమాంతరంగా ఇంటికి పంపడం అంటే ఇది మంచి పద్ధతి కాదని అన్నారు. కాబట్టి ప్రభుత్వం తక్షణమే సర్క్యులర్ 1334 ఉపసంహరించుకొని, టీచర్ కు రెండు లక్షలు, హెల్పర్ కు లక్ష రూపాయల రిటర్మెంట్ బెనిఫిట్స్ తో పాటు కనీస వేతనం 26 వేల రూపాయలు, పని భారం తగ్గించడం, ప్రమాద, ఆరోగ్య బీమా సౌకర్యాలతో పాటు పెన్షన్, ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. కొత్త ప్రభుత్వం అంగన్వాడీల కోరికలను పరిశీలించి కొత్త ఉత్తర్వులు ఇవ్వాల్సిన ప్రభుత్వం గతంలో అంగన్వాడీ టీచర్లు ,హెల్పర్లు వ్యతిరేకించిన పాత జీవో ఉత్తర్వులనే మళ్లీ ముందుకు తెచ్చి అమలు చేయాలని చూడడం సోషనీయమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అంగన్వాడీ ఉద్యోగుల మనోభావాలను ఏమాత్రం పరిగణలోకి తీసుకోకుండా ఆర్థికంగా నష్టం కలిగించే విధమైన చర్యలు చేపడుతూ ఏకపక్షంగా, వేగవంతంగా ముందుకు పోతుందని ఆరోపించారు. ఆంధ్రప్రదేశ్ లో  44 రోజుల సమ్మె వేతనం సమస్యలను పరిష్కరిస్తూ కొత్త జీవోలను తెచ్చిందని కానీ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా అంగన్వాడీ ఉద్యోగులకు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చాక ఇచ్చిన హామీలను అమలు పరచకపోవడమే కాకుండా, గత ప్రభుత్వ హామీలను కూడా అమలు చేయకుండా అంగన్వాడీ ఉద్యోగులను మోసం చేసిందని ఆరోపించారు. తక్షణమే ప్రభుత్వం పునరాలోచన చేసి అంగన్వాడీ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని, సర్క్యులర్ 1334 రద్దు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు అద్దంకి నరసింహ తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) నలగొండ ప్రాజెక్టు ఉపాధ్యక్షురాలు ఎం ప్రకృతాంబ,రాజేశ్వరి ,స్వప్న,సరితా, తదితరులు పాల్గొన్నారు.

# ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్  టీం ఆధ్వర్యంలో దాడులు..


## భారీగా నల్లబెల్లం పట్టివేత..



తుంగతుర్తి ఏప్రిల్ 8 (జనంసాక్షి):
ఎక్సైజ్ అసిస్టెంట్ కమిషనర్ సంతోష్ మరియు ఏఈఎస్ కిషన్ నాయక్ ఆదేశాల మేరకు ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ టీం ఆధ్వర్యంలో మంగళవారం విశ్వసనీయ సమాచారం మేరకు మద్దిరాల మండలం లో తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో కర్ణాటక రాష్ట్రానికి చెందిన  బొలెరో వాహనం తో పాటు  ఆటోలో తరలిస్తున్న  63 బస్తాల నల్ల బెల్లం (3150 కిలోల నల్ల బెల్లం ) మరియు పది లీటర్ల నటుసారాయిని స్వాధీనం చేసుకున్నారు . ఈ సందర్భంగా స్థానిక ఎక్సైజ్ సర్కిల్ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఇట్టి నల్ల బెల్లం తరలిస్తున్నటువంటి  షేక్ సైదా వాహనాన్ని వదిలిపెట్టి పారిపోయాడని తెలిపారు. దీంతో  అతనిపై కేసు నమోదు చేసి  ఆటో మరియు బోలేరో వాహనాన్ని స్వాధీనం చేసుకొని సీజ్ చేయడం జరిగిందన్నారు.  నల్లబెల్లం విక్రయాలకు పాల్పడే వారిపై చట్టరీత్యా చర్యలు ఉంటాయని తెలిపారు. నల్ల బెల్లం కు సంబంధించి ఏదైనా సమాచారం ఉంటే ఎక్సైజ్ అధికారులకు తెలియజేయాలని తెలిపారు . ఈ దాడుల్లో సిఐ రాకేష్  ఎస్ఐ మల్లేష్ , గోపాల్ రావు  కానిస్టేబుల్స్  శ్రీను, ఆయుబ్ , అఫ్సర్,  శేఖర్ రెడ్డి,  బ్రహ్మం, రమేష్ ,నాగరాజులు పాల్గొన్నారు.

# గాయపడ్డ వారిని పరామర్శించిన ఎమ్మెల్యేమందుల సామిల్

తుంగతుర్తి మా ఏప్రిల్ 8 (జనం సాక్షి)



ఇటీవల సూర్యాపేట జిల్లా కేంద్రంలోని మానస నగర్ లో ఆటోలో ప్రయాణిస్తూ జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడి హైదరాబాద్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారిని సోమవారం తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామిల్ పరామర్శించారు. మేరకు ఆయన హైదరాబాదులోని ఆరెంజ్ హాస్పిటల్ లో తీవ్ర గాయాలతో చికిత్స పొందుతున్న నాగారం మండల పరిధిలోని పసునూరి గ్రామానికి చెందిన గొలుసు వేదస్విని(15) కొమ్ము సువర్ణ (40) గొలుసు మోక్షిత్ (7) నీ పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు అనంతరం డాక్టర్లతో మాట్లాడి వారికి మెరుగైన వైద్య సహాయం అందించాలని కోరారు అనంతరం గాయపడిన కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేశారు.

# వేసవి కాలంలో దప్పిక తీరుస్తున చలి వేంద్రం..



చింతపల్లి ఏప్రిల్ 08(జనంసాక్షి)“
 వేసవి కాలంలో ఒక్కపూట భోజనం లేకున్నా మానవుడు జీవించొచ్చు కానీ.. నీరు లేకుండా ఉండటం చాలా కష్టం అని తెలుసుకొని హనుమాన్ గిర్వి దుకాణం జ్యువెలర్స్ ఆధ్వర్యంలో విక్రమ్ సింగ్ రాజు పురోహిత్. చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు..చింతపల్లి మండల కేంద్రంలో హనుమాన్ జ్యువెలర్  షాప్ దగ్గర చలివేంద్రాన్ని ఏర్పాటు చేసి చింతపల్లి మండలంలోని వివిధ గ్రామాల ప్రజలు వేసవి వచ్చిందంటే చాలు నీటి కోసం నానా తిప్పలు పడాల్సిన పరిస్థితులు వస్తున్నాయి . అని  ప్రజలకు వేసవి కాలంలో దాహానికి ఇబ్బంది కాకుండా తన వంతు సహాయంగా దాహార్తిని తీర్చడం కోసం చలివెంద్రం ఏర్పాటు చేశానని అన్నారు ఈ కార్యక్రమంలో కుందేళ్ళ శ్రీశైలం యాదవ్, బబ్లులు ,శివప్రసాద్, తదితరులు పాల్గొన్నారు..

# విజిల్ బ్లోయర్స్ రక్షణ చట్టం 2014 గురించి సమాచార హక్కుచట్టం కార్యకర్తలు తెలుసుకోవాలి

## ఆర్టిఐ  రాష్ట్ర అధ్యక్షులు కొర్ర కిషన్ నాయక్






దేవరకొండ జనం సాక్షిఏప్రిల్ 8
ప్రభుత్వ శాఖల నుంచి సమాచారం కోరే వ్యక్తులకు బెదిరించడం, వేధించడం ఎదురైనప్పుడు వారికీ రక్షణ కల్పించుదుకు ప్రభుత్వం సమాచార హక్కు చట్టం 2005 కార్యకర్తలకు పరిరక్షణ బిల్లు (విజిల్ బ్లోయర్స్ )ను తీసుకొవచ్చింది. 2014, మే 9న రాష్ట్రపతి ఆమోదించారు. ఈ చట్టం  2014, మే, 12న అమలులోకి వచ్చిందని కొర్ర కిషోర్ నాయక్ గుర్తు చేశారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వల పాలనను పారదర్శకత, జవాబుదారీ తనం తీసుకురావడానికి ఇది ఉద్దేశించిందని, ప్రభుత్వాల పనితీరుకి సంబంధించిన సమాచారం దేశ ప్రజలకి అందుబాటులో వుంచడానికి ఇది కృషి చెస్తుదని,సమాచార హక్కు కార్యకర్తల గోప్యతను నిర్లక్ష్యంగా లేదా ఉద్దేష పూర్వంకంగా బయటపెట్టే అధికారులకు మూడేళ్లు జైలు శిక్ష లేదా రూ. 50,000/- జరిమానా ఈ చట్టం ద్వారా విధిస్తారని అన్నారు.

## కాంగ్రెస్ పార్టీ పథకాలకి ఆకర్షితులై పార్టీలో చేరిన యువకులు



నల్గొండటౌన్, ఏప్రిల్ 08(జనంసాక్షి): నల్లగొండ పట్టణంలోని 30, 41 వ వార్డులకు చెందిన 80 మంది బీఆర్ఎస్ పార్టీకి చెందిన యువకులు నల్గొండ పట్టణంలోని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి క్యాంపు కార్యాలయంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి, నల్గొండ మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు, నూతనంగా పార్టీలో చేరిన వారికి కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమానికి ముందు కౌన్సిలర్ కేసానీ వేణుగోపాల్ రెడ్డి వార్డు నుంచి మంత్రి క్యాంపు కార్యాలయం వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరీ రమేష్,యువజన కాంగ్రెస్ నల్గొండ అసెంబ్లీ అధ్యక్షుడు షేక్ జహంగీర్ బాబా పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో నాగార్జున గౌడ్, మహేష్ అలియాస్ కోటి, వెంకటేష్,శరత్,గురువేందర్, హనీఫ్,సంకీర్తన్ రెడ్డి, అరుణ్,అఖిల్,వినీత్ శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.

## రంజాన్ కానుకలు అందజేత..



**బూర్గంపహాడ్ ఏప్రిల్ 08 (జనంసాక్షి)** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గం పహాడ్ మండలం సారపాక టౌన్ బసప్ప క్యాంప్ లో అబూబక్ర్ సిద్ధిక్ మస్జిద్ ఆధ్వర్యంలో పేద ముస్లిమ్ కుటుంబాలకు రంజాన్ పండుగ కానుకలు అందజేశారు. ఈ సందర్భంగా ముస్లిమ్ మత పెద్దలు మాట్లాడుతూ రంజాన్ మాసంలో ప్రతి ముస్లిం తమ సంపాదనలో జకాత్ రూపంలో తమ సంపాదన శుద్ధి చేసుకోవడం కోసం పేద ముస్లిమ్ కుటుంబాలకు సహాయం చేస్తారని, ముస్లిమ్ సిద్ధాంతాలలో నాల్గవది అయిన ఈ జకాత్ ను పూర్వ కాలం నుంచి ముస్లిమ్ సోదరులు పాటించడం ఆనవాయితీ అని తెలిపారు. ఈ కార్య క్రమంలో మస్జిద్ ప్రెసిడెంట్ గుల్ మొహమ్మద్, ట్రేసరర్ లాల్ మొహమ్మద్, అబ్దుల్ అజీజ్, రసూల్, టిప్పు సుల్తాన్, సాధిక్ మత పెద్దలు పాల్గొన్నారు.

## శ్రీ క్రోధి కావాలి మహా బోధి



కాలం కానివేళ కాలం
మరోసారి పురుడుపోసుకుంది!
ఆగని ఋతు క్రమంలో చైత్రం
పునరావిర్భవిస్తుంది!!
కాల గర్భానికి తొమ్మిది కాదు
పన్నెండు నెలలు%ా.
ఇప్పుడు ఈ నవజాత..."శ్రీ క్రోధి"
ప్రసవం నీది- ప్రసవ వేదన మాది
కాలం కాని వేళ కాలం కేదారాల్లో సైకతాల్ని
వెదజల్లుతుంది.
మానవత్వం ఎండిన చెలిమ. తోడుతుంటే పాతాళం..
లోలోన తాకుతుంది..
రాజకీయం బహురూపి ..
కోయిల ఆలాపన%ా%.మాని కాకై ప్రేలాపన.-
కాలం వేసిన చిక్కుముళ్ళని విప్పడంలోనే మనిషి
జీవితం నిమగ్నం
రాజ్యం విసిరిన గాలంలో ఉచితం సముచితాల మధ్య
దేశప్రజ సమస్తం.
గంజాయి వనంలో యువత విహారిస్తోంది.
నీరందక తులసి వనం హరిస్తోంది.
చెడే మంచిగా చెలామణీ లోసగటు మనిషి కి తరగని
అప్పు..
కృత్రిమ మేథో తరంగాలు తిరగబడి ఉప్పెనై జాతిపై
విరుచుకు పడకముందే..
వాయిస్ క్లోనింగ్ తో నీ గొంతే నీకు గోతులు
తీయకముందే...
డీప్ ఫేకింగ్ లో నీ రూపమే నీకు శత్రువై నీతో
యుద్ధం చేయకముందే...
శాస్త్రీయత ఆధునికతల పెనుగాలిలో నైతికత
ఎగిరిపోయే ముప్పు!
కాలం కాని కాలం..
సంధికాలంలో
శ్రీ క్రోధి!
మహా జనానికి కావాలి నువ్వో మహా బోధి!

**డాఎఎ.వి.గిరిసింహారావు. (ఋషి)**
**వైద్యుడు,రచయిత,సామాజికవేత్త**
**ఖమ్మం**
**9701450819**

## శ్రీకనకదుర్గ అమ్మవారి పొంగళ్ళజాతర

### - ప్రత్యేక పూజలు నిర్వహించిన కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి బలరాంనాయక్



బూర్గంపహాడ్ ఏప్రిల్ 08 (జనంసాక్షి) : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండలం సారపాక గాంధీనగర్లో వేంచేసి ఉన్న శ్రీశ్రీశ్రీ కనకదుర్గమ్మ వారి దేవాలయంలో 4వ పొంగళ్ళ జాతర మహోత్సవాలు సోమవారం శాస్త్రోక్తంగా ప్రారంభమయ్యాయి. మూడు రోజులు జరిగే ఈ పొంగళ్ళ జాతర మహోత్స వాల్లో రాష్ట్ర వ్యాప్తంగా ఈతి బాధలు, ఎటువంటి వ్యాధి బాధలు పడకుండా పాడి పంటలతో రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని కోరుకుంటూ అమ్మవారికి పొంగళ్ళు సమర్పిస్తారు. ఈ పొంగళ్ళ మహోత్సవంలో ఇతర జిల్లాల నుంచి కూడా భక్తులు వచ్చి అమ్మవారికి పొంగళ్ళు సమర్పిస్తారని ఆలయ కమిటీ సభ్యులు తెలియజేశారు. ఆలయ కమిటీ భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలుగకుండా మంచినీటి సదుపాయం వంటి మౌళిక సదుపాయా లను సమకూర్చారు. ఈ నేపథ్యంలో సోమవారం కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి, మాజీ కేంద్ర మంత్రి పోరిక బలరాంనాయక్ అమ్మవారిని దర్శించుకున్నారు. దేవాలయం వద్దకు చేరుకున్న ఈయనకు దేవస్థాన కమిటీ సభ్యులు మేళతాళాలు, మంగళవాయిద్యాలతో ఘనస్వాగతం పలికారు. దేవస్థానం ఆవరణంలోకి రాగానే ఆలయ ప్రధాన అర్చకులు వెల్ది శివసాయి కుమార్ శర్మ వరివట్టం కట్టి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. గోత్రనామార్చన చేసి అమ్మవారి తీర్థప్రసాద వితరణ గావించారు, అనంతరం శ్రీకనకదుర్గమ్మ చిత్రపటాన్ని కమిటీసభ్యుల చేతులమీదుగా బహూకరించారు. ఈ సందర్భంగా బలరాంనాయక్ మాట్లాడుతూ.. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో గెలవాలని, ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని, నియోజకవర్గ అభివృద్ధికి తన వంతు బాధ్యత నిర్వహించేలా అమ్మవారి ఆశీస్సులు ఉండాలని కోరుకున్నట్లు తెలియజేశారు. తదుపరి ఆయన చేతులమీదుగా అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ గౌరవ అధ్యక్షుడు అజ్మీరా రాంజీనాయక్, అధ్యక్షుడు పప్పు కుమారస్వామి, ఉపాధ్యక్షుడు సిలివేరు శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి సిలివేరు వీరాంజనేయులు, సహాయ కార్యదర్శి నాగులంచ రమేష్, కార్యవర్గ సభ్యులు భూక్య రమేష్, కర్రి జగన్నాధరావు, పాలిన రమేష్, కానూరి మోహన్రావు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



## స్మార్ట్‌కిడ్జ్‌లో అంబరాన్ని అంటిన ఉగాది వేడుకలు

**ఖమ్మం, ఏప్రిల్ 8, (జనంసాక్షి):** స్థానిక స్మార్ట్ కిడ్జ్ పాఠశాలలో సోమవారం శ్రీ క్రోధి నామ తెలుగు సంవత్సరాది ఉగాది పర్వదిన వేడుకలు సంబురంగా జరిగాయి. నూతన తెలుగు సంవత్సరానికి సాంప్రదాయ సిద్ధంగా విద్యార్థులు స్వాగతం పలికారు. పాఠశాలను మామిడి తోరణాలతో అందంగా ముస్తాబు చేసి, సాంప్రదాయ వస్త్రధారణలో చిన్నారులు కనువిందు చేశారు. షడ్రుచులతో కూడిన ఉగాది పచ్చడిని విద్యార్థులు ఆరగించి తెలుగు సాంప్రదాయాన్ని ప్రతిబింబించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణచైతన్య మాట్లాడుతూ శ్రీ క్రోధి నామ తెలుగు సంవత్సరాదిలో ప్రతి ఒక్కరిలో సుఖ సంతోషాలు వెల్లి విరియాలని ఆకాంక్షించారు. తెలుగు సంస్కృతి సాంప్రదాయాలు ప్రతిబింబించడానికి ఉగాది పర్వదినం ప్రతి ఒక్కరిలో సాంప్రదాయ వెలుగులు నింపుతుందన్నారు. మన తెలుగు సాంప్రదాయాలను పరిరక్షించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ చింతనిప్పు సుకన్య, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మైనారిటీ యూత్ ఆధ్వర్యంలో ఓపెన్ టూ ఆల్ వాలీబాల్ టోర్నమెంట్ ప్రారంభించిన ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్



కొండమల్లేపల్లి ఏప్రిల్ 8 జనం సాక్షి : కొండమల్లేపల్లి మండల కేంద్రంలో సోమవారం తహశీల్దార్ కార్యాలయ ఆవరణంలో గల తెలంగాణ క్రీడా ప్రాంగణంలో ఉగాది మరియు పవిత్ర రంజాన్ పండుగ సందర్భంగా మైనారిటీ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఓపెన్ టూ ఆల్ వాలీబాల్ టోర్నమెంట్ ను దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ స్థానిక ఎంపిపి దూదిపాల రేఖ శ్రీధర్ రెడ్డి లతో కలిసి ఘనంగా ప్రారంభించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ మాట్లాడుతూ యువత చదువులతో పాటు క్రీడలలో కూడా రాణించాలని అన్నారు క్రీడా రంగంలో పాల్గొనే యువతకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా ప్రోత్సహిస్తుంది అని అన్నారు ప్రతిభావంతులైన క్రీడాకారులకు స్పోర్ట్స్ కోటాలో ప్రభుత్వ ఉద్యోగ అవకాశాలు ఉంటాయని తెలిపారు క్రీడలతో శారీరక ఉల్లాసంతో పాటు మానసిక ప్రశాంతత ఉంటుందన్నారు వ్యక్తిగత కోపతాపాలకు తావు లేకుండా టోర్నమెంట్ క్రీడా స్ఫూర్తితో మాత్రమే ఆడాలన్నారు క్రీడాకారులను పరిచయం చేసుకొని శుభాకాంక్షలు తెలిపారు అనంతరం టోర్నమెంట్ ఆర్గనైజర్స్ సయ్యద్ హబీబ్, సయ్యద్ అజ్జు నదీమ్, ఎస్ డి సయ్యద్, ముహమ్మద్ జమాల్ పాషా, సయ్యద్ జానీ, షేక్ ఇలియాస్, ముహమ్మద్ ఫయాజ్ లు కలిసి టోర్నమెంట్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా వచ్చిన ఎమ్మెల్యే బాలునాయక్ ను గజమాలతో ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ డాక్టర్ దూదిపాల వేణుధర్ రెడ్డి, వైస్ ఎంపిపి కాసర్ల వెంకటేశ్వర్లు, నల్లగొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరాజ్ ఖాన్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఉట్కూరి వేమన్ రెడ్డి, ఎంపిటిసి రామావత్ జగన్ నాయక్, పట్టణ అధ్యక్షుడు కైసర్ ఖాన్, మాజీ సర్పంచులు కుంభం శ్రీనివాస్ గౌడ్, రమావత్ రవి నాయక్, భీమ్ సింగ్ నాయక్, మాడుగుల యాదగిరి, మాజీ ఉప సర్పంచులు గంధం సురేష్, మంగ్యా నాయక్, యేకుల సురేష్, పెద్దిశెట్టి సుధాకర్, కోట్ల జగదీష్, నీలం శ్రీనివాస్, శంకర్ నాయక్, లాలూ నాయక్, బచ్చనబోయిన శ్రీనివాస్ యాదవ్, పంగ అంజి యాదవ్, బొడ్డుపల్లి అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రగతి విద్యాలయ పూర్వ విద్యార్థుల సమ్మేళనం

## గురువులకు ఘన సత్కారం



ఖమ్మం ఆర్సి,ఎప్రిల్8(జనంసాక్షి)
అప్పుడెప్పుడో కలసి చదువుకున్నారు. చిన్ననాటి వయసు తెలిసి తెలియని ఊహలు అన్నదమ్ముల్లా అక్క చెల్లెలు లాగా ఒకరికొకరు సహాయ సహకారాలు. అంతలోనే కొట్లాటలు. చదువులో పోటీ ,ఇతర రంగాలలో పోటీ. ఉన్నత పాఠశాలలో విద్యతో పాటు ఇంటర్మీడియట్, డిగ్రీ, ఆ తర్వాత పై చదువులు. సరస్వతీ తల్లి ఒడిలో ఆడుతూ పాడుతూ సరదాగా గడిపిన జీవితం. ఆగని కాలం కరిగిపోతున్న జీవితం. జీవన మనుగడ పోరాటంలో ఎవరి దారి వారిదే, సంవత్సరాలు, దశాబ్దం, రెండు దశాబ్దాలు, మూడు దశాబ్దాలు గడిచిపోయాయి. ఉరుకుల పరుగుల జీవితంలో ఒక్క క్షణం ఆగి వెనక్కు తిరిగి చూసుకున్నారు. ఆనాటి చదువులు, నాటి మానవత్వ విలువలు, స్నేహ బాంధవ్యాలు, ఆత్మీయ అనుబంధాలు, ఒక్కసారి నెమరు వేసుకున్నారు. అంతే చరవాణితో అందుబాటులో ఉన్న ఆనాటి సహచర తరగతి విద్యార్థులతో మాటలు కలిపారు. అందుబాటులో ఉన్న వారితో మాట్లాడారు అందుబాటులో లేని వారిని చరవాణి నెంబర్లు సేకరించి అందరూ ఒక చోట గూడారు. మూడు దశాబ్దాల తర్వాత ముచ్చట పడ్డారు. ఒకరికొకరు గుర్తుపట్టలేని చిన్ననాటి మిత్రత్వం. తీయని పలకరింపులు, ఆత్మీయత అనుబంధాలు, ఆనాటి చిలిపి చేష్టలు, అన్ని ఒక్కసారిగా పేలిపోయాయి. షేక్ హ్యాండులు, ఆలింగనాలు. వైరాలోని ప్రగతి విద్యాలయంనందు 1992 - 93 వ సంవత్సరంలో 10వ తరగతి చదివిన విద్యార్థులు సోమవారం ఖమ్మంలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఆనాటి విద్యార్థులైన నేటి పౌరులు ఎన్టీవీ వాయిస్ ఓవర్ ఆర్టిస్ట్ ప్రతాపని సునీత రమేష్, టీవీ5 ఢిల్లీ బ్యూరో ఇన్చార్జిగా పనిచేస్తున్న తేలప్రోలు శ్రీనివాసరావు, హైదరాబాదులో వి6 ఇన్ పుట్ ఎడిటర్ గా పనిచేస్తున్న రాయల రమేష్, కొమ్మిశెట్టి సునీత, తేజ్ కుమార్, శీలం వెంకటరెడ్డి, తమ్మినేని రవి, మోటపోతుల వెంకటేశ్వరరావు, నున్న నాగేశ్వరరావు, కొమ్మినేని నరేంద్ర, పారుపల్లి ప్రభాకర్ ల నేతృత్వంలో ఈ ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. మొదట గురువులు జ్యోతి ప్రజ్వలన చేశారు. ప్రతాపని సునీత నిర్వహణలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహించారు విద్యార్థులు ఒకరికొకరు పరిచయం చేసుకున్నారు. ప్రగతి విద్యాలయం విద్యార్థుల గురువులైనటువంటి దామా వెంకటేశ్వరరావు, వై వి రామ నరసయ్య, జే భద్రయ్య, కట్టెకోల చిన నరసయ్య, దునక వెంకటేశ్వరరావు తదితర గురువులకు వారు పాదాభివందనం చేస్తూ ఘనంగా సత్కరించారు. గురువుల సందేశాల అనంతరం పూర్వ విద్యార్థులు ఆనందంతో కేరింతలు కొడుతూ ఆటపాటలతో పాత జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ ఆనందంగా గడిపారు. క్రోధి నామ వేడుకలుగా నాటి గురువులతో తామంతా గుమికూడి ఈ సమ్మేళనం నిర్వహించుకోవడం తమకెంతో ఆనందదాయకంగా ఉందని వారు పేర్కొన్నారు. తీరికలేని జీవితంలో ఒక్కరోజు ఆ జీవితాన్ని పక్కనపెట్టి ఉదయం నుండి సాయంత్రం వరకు ఈ లోకాన్ని మరచి విద్యార్థి దశలో విహరించి మైమరచిపోయారు.

# నేడే క్రోధి నామ సంవత్సరం ఉగాది పండుగ



హుజూర్ నగర్ ఏప్రిల్ 8 (జనంసాక్షి): తెలుగువారి నూతన సంవత్సరం పేరు క్రోధి నామ సంవత్సరం. క్రోధి అనే పదానికి 'కోపం కలిగించేది' అని అర్థం. పంచాంగం ప్రకారం ప్రతి ఉగాదికి (2024) ఒక్కో పేరు ఉంటుంది. 'యుగాది' 'ఆది' అనే పదాలు కలిసి ఉగాది అనే పదం ఏర్పడింది. యుగం అంటే వయస్సు , ఆది అంటే ప్రారంభం అని అర్థం. మహారాష్ట్రలో ఉగాది పండుగను 'గుడి పడ్వా' పేరుతో జరుపుకుంటారు. ఈ పండుగను బెంగాలీలు "పోయిలా బైశాఖ్", సిక్కులు "వైశాఖీ", మలయాళీలు "విషు" అనే పేరుతో సెలబ్రేట్ చేసుకుంటారు.
లిపండుగ విశేషాలివీ..మత్స్యావతారం ధరించిన విష్ణుమూర్తి సోమకుని సంహరించి వేదాలను తిరిగి బ్రహ్మకు అప్పగించిన సందర్భంగా 'ఉగాది' ఆచరణలోకి వచ్చిందని అంటారు.బ్రహ్మదేవుడు ఈ జగత్తును చైత్ర మాస శుక్లపక్ష ప్రథమ దినాన సూర్యోదయ వేళ సమగ్రంగా సృష్టించాడని చెబుతారు. కాలగణనాన్ని గ్రహ, నక్షత్ర, ఋతు, మాస, వర్ష, వర్షాధికులను బ్రహ్మదేవుడు ఈనాడు ప్రవర్తింప చేశాడన్నది పెద్దల భావన.శ్రీరాముడు, విక్రమాదిత్యుడు, శాలివాహనుడు రాజ్యాధికారం స్వీకరించి పట్టాభిషిక్తులైన రోజు కూడా ఉగాదే. ఉగాది టైంలోనే వసంత ఋతువు కూడా మొదలవుతుంది. కొత్త జీవితానికి గుర్తుగా ఉగాది పండుగను జరుపుకొంటారు. ఉగాది పండుగ రోజున కొత్త పనులు మొదలుపెడుతుంటారు. బంగారం, కొత్త వస్తువులు, కొత్త వాహనాలు, కొత్త ఇళ్లు లాంటివి కొంటారు. కొత్త వ్యాపారానికి కూడా శుభతరుణంగా భావిస్తారు. ఉగాది పండుగ రోజున పులిహోర, పాయసం, బొబ్బట్లు అనేవి ఫేమస్ ఫుడ్ ఐటమ్స్, కొత్తమామిడి కాయలు, వేపపువ్వు, బెల్లం, పులుపు, కారం ఇలా షడ్రుచులతో కూడిన ఉగాది పచ్చడిని పండుగ వేళ తయారు చేస్తారు. ఉగాది రోజున పంచాంగ శ్రవణం వింటే మంచిదని పెద్దలు చెబుతారు. ఆదాయ వ్యయాలు, రాజ పూజ్య అవమానాలు, కందాయ ఫలాలు, రాశి ఫలాలు తెలియజెప్పే పంచాంగం వినటం ఆనవాయితీ.

# త్రాగునీటిని పొదుపుగా వాడాలి

**మాస్టర్ బ్యాలెన్సింగ్ రిజర్వాయర్, ఫ్లో మీటర్ పరిశీలన**

**వార్డుల్లో సిబ్బంది నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలి**

**-జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావు**



సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి): వేసవి దృష్ట్యా పట్టణ ప్రజలకు శుద్ధి త్రాగునీరు అందించాలని జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావు మున్సిపల్ అధికారులను ఆదేశించారు.సూర్యాపేట పట్టణానికి 24 ఎంఎల్టీ త్రాగు నీరు అందిస్తున్నామని, అలాగే మున్సిపాలిటీలో విలీనమైన జీపీలతో పాటు అన్ని వార్డులలో ఎక్కడ కూడా నీటి ఇబ్బంది తలెత్తకుండా నిరంతరం పర్యవేక్షణ ఉండాలని సూచించారు.శాంతినగర్ లోని మాస్టర్ బ్యాలెన్సింగ్ రిజర్వాయర్, ఫ్లో మీటర్ ను పరిశీలించారు.పట్టణానికి ఇమాంపేట,చందుపట్ల నుండి వస్తున్న నీటి లభ్యత తదితర విషయాలను మున్సిపల్ సిబ్బందితో చర్చించారు.వేసవి దృష్ట్యా ఈ మూడు నెలలు నీటిని పొదుపుగా వాడుకొనేలా అవగాహన కల్పించాలని,అన్ని నీటి ట్యాంక్ క్లోరినేషన్ చేయాలని అన్నారు.నీటిని టేస్ట్ చేసి పరిశీలించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, ఈఈ కృష్ణ ప్రసాద్, ఎంబి ఈఈ అరుణాకర్ రెడ్డి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# కారేపల్లిలో పగిలిన మిషన్ భగీరధ నీటి పైప్‌లైన్

## నిలిచిన నీటి సరఫరా

కారేపల్లి, ఏప్రిల్08(జనంసాక్షి) :
కారేపల్లి అంబేద్కర్ సెంటర్ సమీపంలో విద్యుత్ శాఖ ట్రాన్స్ ఫార్మర్ కోసం సోమవారం ట్రాక్టర్‌తో గుంత తీస్తుండగా మిషన్ భగీరధ పైప్ లైన్ పగిలింది. దీంతో నీరు వృధ్ధాగా పోతుంది. కారేపల్లి అంబేద్కర్ సెంటర్ సమీపంలో నూతనంగా ట్రాన్స్ పార్మర్‌ను ఏర్పాటు చేస్తున్నారు. అక్కడ స్తంభాలు ఏర్పాటు చేయాల్సి ఉంది. విద్యుత్ సిబ్బంది ట్రాక్టర్ హెూల్ మిషన్‌తో గుంత తవ్వు తుండగా అదే ప్రాంతంలో మిషన్ భగీరధ పైప్ కు తగిలి పైపు పగిలింది. వెంటనే మిషన్ భగీరధ సిబ్బందికి తెల్పటంత వారు ఆ పైప్ లైన్ నుండి నీటి సరఫరాను ఆపివేశారు. పగిలిన పైప్ మిషన్ భగీరధ మెయిన్ పైప్ లైన్ కావటంతో కారేపల్లి క్రాస్ రోడ్ వరకు నీటి సరఫరాకు అంతరాయం కల్గనుంది. ఈ విషయమై మిషన్ భగీరధ ఏఈ చిరంజీవి వివరణ ఇస్తూ 10 గ్రామాల వరకు నీటి సరఫరా పై ప్రభావం ఉంటుందన్నారు. మంగళవారం పైప్ లైన్ మరమ్మత్తు చేయనున్నట్లు తెలిపారు.

# వేతనాలు విడుదల చేయాలని ఎంపీడీవోకు కార్మికుల వినతి

**పాలకులు మారిన తీరని జీపీ కార్మికుల వేతలు - సీఐటీయు నేత నరేంద్ర**



కారేపల్లి, ఏప్రిల్08(జనంసాక్షి) :
వేతనాలు లేక పంచాయతీలలో పని చేస్తున్న జీపీ కార్మికులు అవస్థలు పడుతున్నారని వారికి వెంటనే వేతనాలు విడుదల చేయాలని సోమవారం సీఐటీయు కారేపల్లి ఎంపీడీవో సురేందర్‌కు వినతిపత్రం అందజేశారు. సెప్టెంబర్-2023 నుండి మార్చి-2024 వరకు వేతనాలు ఇవ్వలేదని, సమ్మెకాలం నెల రోజుల వేతనంతో కలిపి 8 నెలల వేతనాలు రావల్సి ఉందని వినతిలో పేర్కొన్నారు. వేతనాలు అందకజీపీ కార్మికుల జీవనం కష్టంగా మారిందని తెలిపారు. ఈసందర్బంగా సీఐటీయు మండలకార్యదర్శి కే.నరేంద్ర మాట్లాడుతూ పాలకులు మారిన పంచాయతీ కార్మికుల వేతలు తీరలేదన్నారు. బీఆర్ఎస్ ఫ్రభుత్వ కార్మికుల పట్ల నిరంకుశంగా వ్యవహరించి తగిన మూల్యం చెల్లించుకుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం హాయాంలో నైనా సమస్యలు పరిష్కారం అవుతాయని ఆశిస్తే 100 రోజులు దాటిన సమస్యలు పరిష్కారం కాలేదన్నారు. ప్రభుత్వం వెంటనే స్పంధించి జీపీ కార్మికుల వేతనాలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో జీపి కార్మిక సంఘం నాయకులు ఎస్కె. హుస్సేన్, బోళ్ల కొమరయ్య, యాదగిరి, రాంబాబు, ప్రహ్మం, అశోక్, వెంకటేశ్, మంగ, ఉమ, శ్రీను అర్జున్ తదితరులు పాల్గొన్నారు.